# సమస్యల సాధనకోసం మన్ననూర్ నుండి మహబూబ్‌నగర్ వరకు చెంచులు చేసే పాదయాత్రను జయప్రదం చేయండి

తేది. **11-12-1995** నుండి **15-12-1995** వరకు

ప్రజలారా !

అనాదిగా నాగరిక సమాజమునకు దూరంగా అడవిలో జంతువుల మాదిరి నివశించే మనుషులము మేము, మా జాతి చెంచు జాతి, శరీరంనిండా కప్పుకొవడానికి బట్టలు లేక గోసి గుడ్డలతో కాలం వెళ్ళబుచ్చే తెగమాది. చెంచు జనాభ జిల్లాలో ఏడువేల మంది మాత్రమే అడవిలో ఉండే ఆనందాన్ని పొందుతూ జంతువుల మధ్య నివశించే చెంచులు పాదయాత్ర ఎందుకు చేపట్టవలసి వచ్చిందో వివరిస్తాము వినండి న్యాయమనిపిస్తే మద్దతు ఇవ్వండి

ఈ దేశానికి బ్రిటిష్ వాళ్ళు రాకముందు మా ప్రాంతాలకు మేమే రాజులం. అడవిమాది అడవిలో యున్న సంపద పశు పక్షాదులు సర్వం మావే, అడవిని రక్షించడమే మాధ్యేయుంగా ఉండేది బ్రిటీష్ వాళ్ళు వచ్చిన తర్వాత అడవి సంపదపై వారి కన్ను పడింది. అడవులను ఆక్రమించుకొనడానికి ఎంతో మంది గిరిజన నాయకులను హతమార్చారు. అడవిని స్వాదీనపరచుకొని అడవి సంరక్షణ చట్టాలు తెచ్చి మమ్ములను అడవికి దూరం చేశారు. కాయ ముట్టినా, పండు ముట్టినా, ఉడుతను చంపినా, కుందేలును చంపినా దండుగ పడేది. ఆనాటినుండి నేటివరకు మేము పరాధీనులమే. సంపదవుండి దరిద్రులమే. ప్రభుత్వాలు మారినా, పాలకులుమారినా దేశానికి స్వాతంత్ర్యం లభించినా మా బ్రతుకు మారలేదు వ్యధ తీరలేదు ప్రస్తుతం ఎవరిపాలన రాష్ట్రంలో అధికారంలో ఉందో చెంచులకు తెలియదు. వారికి తెలిసిందంతా అడవి ఉత్పత్తులను సేకరించి గిరిజన కార్పోరేషన్‌కు అమ్మడమే.

చెంచులు భూములులేని వారు కారు, వందలాది ఎకరాల భూములు ఉన్నాయి. ఎకరం విలువ వేల రూపాయలు చేస్తుంది, కాని చెంచుల పేర పట్టాయున్నా భూమిని గిరిజనేతరులు ఆక్రమించుకున్నారు. చెంచులను గ్రామాలనుండి వెళ్ళగొట్టారు. వస్తుతం చాలామంది చెంచులు ఉపాధిలేక బిక్షాటకులుగా కాలం గడుపుచున్నారు. చెంచుల భూములను ఇతరులు ఆక్రమించుకుంటే మా భూమిలో మేము కూలీలుగా మారాము. మా భూమి మాకు ఇప్పించమని అధికారులను ఎన్నిసార్లు అడిగినా పట్టించుకోలేదు. కొందరు అధికారులు పట్టించుకొనే ప్రయత్నం చేసినా గిరిజనుల భూములు ఆక్రమించుకొన్న గిరిజనేతర నాయకులు ఆ అధికారులను బదిలిచేయించారు. చెంచులకు కోట్లాది రూపాయల నిధులు కేటాయిస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నది. స్వాతంత్ర్యయం వచ్చినప్పటినుండి కేటాయించిన నిధులన్నింటిని కలిపితె మా జాతిలో అందరు లక్షాధికారులు కావాలి, కాని మాలోయున్న అమాయకత్వాన్ని ఆధారం చేసుకొని, అధికారులు దళారులు మొత్తం ఎంతోకంత మా చేతుల్లో పెడుతున్నారు భూములు, ఎద్దులు ఇస్తామని అధికారులు చెబుతారు, ఆశలు చూయిస్తారు కార్యాలయం చుట్టు తిప్పుకుంటారు. కాని ఇచ్చేది ఏమి ఉండదు కానిమాకు దూరంగా ఉండే ప్రజలు మాత్రం ప్రభుత్వం ఇచ్చేదంతా చెంచులు తాగుడుకు ఖర్చు పెడుతున్నారని అనుకొంటారు ఉదాహరణకు ఎద్దులబండికి ప్రభుత్వం 7000/- కేటాయిస్తుంది. ఈ డబ్బుతో ఎద్దులేరావు, ఇంకా ఎద్దులబండి కొనడము అసలే సాధ్యముకాదు. అధికారులే ఎవరివో ఒక్కరివి ఎద్దులబండ్లు తీసుకొనివచ్చి వాటిని మేము కొన్నట్లు ఎంతో నాటకము ఆడుతారు, లంచాలు, ఖర్చులు తీసుకొంటారు, వెయ్యి, రెండువేలో చేతిలో పెడతారు. పొటిలో తినడానికి తిండిలేని మేము తిండిగింజలు కొని తింటాము సమాజము మొత్తంలో తాగుబోతులు ఉన్నట్లు మాలో కొందరు తాగుబోతులు ఉన్నారు. వారు ప్రభుత్వ అధికారులు ఇచ్చే డబ్బుతో తాగవచ్చుకాని అంత మాత్రాన తాగుబోతుల కాము భూములు ప్రభుత్వం కొని ఇస్తానంటుంది. ఎకరకు చెల్లించేది ఐదువేల రూపాయలేనంటుంది. ఐదువేలకు ఏ భూమిరాదు ప్రభుత్వం భూములు కొనడానికి నిధులు కేటాయిస్తుంది అవి అట్లె మురిగిపోతాయితప్ప చెంచులకు ఉపయోగపడవు మేంఅడవిలో నివశించడంవల్ల చుట్టువున్న అడవిలో చెట్లులేనిచోట సాగుచేద్దామంటే అటవి చట్టాలు అడ్డువస్తున్నాయి.

వ్యాపారులనుండి మమ్ములను కాపాడటానికి ఉద్భవించామని చెప్పి గిరిజన కార్పోరేషన్ అధికారులే పెద్ద దోపిడి దొంగలు నిరక్షరాస్యులు చైతన్య రహితులమైన మమ్ములను విపరీతంగా దోచుకుతింటున్నారు. మేము సేకరించే అటవి ఉత్పత్తులను అతితక్కువ ధరకు కొంటున్నారు. తవిసిగోంద్రు ధర కిలోకు మార్కెట్‌లో 300/- రూ॥లు వుండగా మా దగ్గర 40 నుండి 60 రూ॥ గిరిజన కార్పోరేషన్ కొంటున్నదంటే మేంఎంత నష్టపోన్న, మోఅంచనావేయండి

☞ (త్రిప్పి చూడుము)

మాకు వైద్య సహాయం అందించడానికి అనేకమంది వైద్యులు వున్నారని చాలా మంది అనుకొంటారు. ఒక డాక్టర్ మాత్రమే ప్రస్తుతం వున్నాడు. వైద్య బృందాలు కూడ పట్టణాలకు పరిమితం అయినారు, రోగాలతో అనునిత్యం బాధపడేమాకు ఏ వైద్య సహాయం అందదు. ప్రపంచంలో అన్ని జాతులలో జనాభ పెరుగుదల సమస్య వుంది కాని వైద్య సదుపాయం లేక మా జాతి రోజురోజుకు నశించిపోతున్నది. ఎంతో మంది మలేరియా, క్షయ వ్యాధులతో మృతిచెందారు రోగం వస్తే ఆ మనిషిని మైళ్ళకొద్ది దూరం మోసుకొని పోవాలి అంతదూరం మోసుకపోయిన డాక్టర్ వుంటాడోలేడో తెలియదు. డాక్టర్ లేకపోతే ప్రయివేట్‌గా చూయించుకొనే ఆర్థిక స్థితి మాకులేదు. దీనివల్ల ఎంతమంది చనిపోయిన మనస్సు గట్టిగ చేసుకొని బ్రతుకుతున్నాం.

అడవిలో దొరికే గడ్డితో గుడిసెలు వేసుకొనే చెంచుల జీవనం వర్షకాలం వర్ణనాతీతం. గుడిసెలన్నీ వానొస్తే లొడలొడ, ఎండవస్తే గడగడ తొర్రి గుడిసెలలో చలికి, గాలికి, ఎండకు కాలం గడుపుతున్నారు. ప్రభుత్వం చెంచులకొరకు కొన్ని ఇండ్లు కట్టిన అనేకచోట్ల అవి కూలడానికి సిద్ధంగా వున్నాయి, మరికొన్ని చోట్ల కూలిపోయాయి అధికారులు, కాంట్రాక్టర్లు కుమ్మక్కయి ఇండ్లు కట్టించారు. ఆ ఇండ్లలోకిపోయి మేము కాపురం పెట్టకముందే ఇండ్లు అక్కడక్కడ కూలిపోయాయి ప్రాణభయంతో మళ్ళీ గుడిసెలోనే మేము తలదాచుకుంటున్నాము.

చెంచుల పిల్లలను పాఠశాలకు పంపితే ప్రతినెల 25 కిలోల బియ్యం ఉచితంగా ఇస్తామని ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటించింది మేము ఆశపడి మా పిల్లలను బడికి పంపాము రెండు నెలలు మాత్రమే ఇచ్చి ప్రభుత్వము చేతులు దులుపుకున్నది నేడు మాపిల్లలు తినడానికి తిండిలేక అల్లాడుతున్నారు. చెంచులకు అనేక ఉద్యోగాలు ఇచ్చిన ఎవ్వరు ఉద్యోగంలో చేరడంలేదని ప్రభుత్వం అంటున్నది. కాని మా పిల్లలు చాలమంది నిరుద్యోగులు వున్నారు. వారికి ఉద్యోగం చూయించాలని, ఉపాధి కల్పించాలని మేము ఎంతవేడుకున్న ప్రభుత్వం స్పందించదు

ఇలా చెప్పుతుంటు పోతె మా జీవితాలే పెద్దకతలు అవుతాయి. నాగరిక సమాజంలో జీవించుచున్న మీరు మా బాధలను అర్థంచేసుకొండి మా డిమాండ్ల సాధనకోసం మేముచేసే పాదయాత్రకు మద్దతు ఇవ్వండి ప్రభుత్వపు బూటకత్వాన్ని అర్థం చేసుకొండి మాతో భుజంభుజంకలిపి నడువాలనికోరుతున్నాం పాదయాత్రను జయప్రదంచెయ్యండి

**పాదయాత్ర వివరాలు**

11-12-95 మన్ననూర్‌లో ప్రారంభమయి రాత్రికి అచ్చంపేట
12-12-95 అచ్చంపేట నుండి రాత్రికి తెల్కపల్లి
13-12-95 తెల్కపల్లి నుండి నాగర్‌కర్నూల్‌కు
14-12-95 నాగర్‌కర్నూల్ నుండి మొల్గర వరకు
15-12-95 మొల్గర నుండి మహబూబ్‌నగర్‌కు కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పణ

## ☛ డిమాండ్స్ ☚

1. గిరిజనేతరుల చేతిలో యున్న చెంచుల భూములన్నీ చెంచులకు అప్పజెప్పాలి.
2. భూములు లేని చెంచులకు భూమికొని ఇవ్వాలి.
3. చెంచులు సాగుచేసిన బంజార్, అడవి భూములకు పట్టాలు ఇచ్చి పట్టాదారు పాసుపుస్తకాలను విడుదల చేయాలి,
4. చెంచు గిరిజనులకు భూములకు నీటి సౌకర్యం కొరకు బావులు త్రవ్వించాలి, మోటర్లు కొని ఇవ్వాలి. చెరువులు చెక్‌డ్యాములు ఊట చెరువులు నిర్మించాలి.
5. చెంచులందరికి పక్కా ఇల్లు ప్రభుత్వమే కట్టించి ఇవ్వాలి.
6. చెంచులు సేకరించిన అటవి ఉత్పత్తులకు సరియైన ధర చెల్లించాలి, అటవి ఉత్పత్తులు సేకరించే చెంచులకు జీవితబీమా వర్తింపచేయాలి
7. చెంచులకు వైద్య సదుపాయం కల్పించాలి పదిపెంటలకు ఒక ఆసుపత్రి నిర్మించాలి
8. ప్రతిచెంచు కుటుంబమునకు ఎద్దులబండి ఇవ్వాలి, వ్యవసాయ సామాగ్రి, ఎరువులు, విత్తనాలు సరఫరా చేయాలి
9. నిరుద్యోగ చెంచు యువకులకు ఉపాధి కలిపించాలి అర్హులయిన వారికి ఉద్యోగం ఇవ్వాలి,
10 వలసపోయిన చెంచులకు పని కల్పించాలి చెంచు ప్రాంతలలో జరిగే అభివృద్ధి పనులలో గిరిజనులకు భాగస్వామ్యం కల్పించాలి,
11. చెంచు వితంతువులకు, వృద్ధులకు, అనాథలకు పించన్లు మంజూర్‌చేయాలి చెంచులందరికి రేషన్‌కార్డులు ఇవ్వాలి
12. ప్రతి చెంచుపెంటలో పాఠశాల ఏర్పాటు చేయాలి. పాఠశాలకు పోయె ప్రతి విద్యార్థి కుటుంబమునకు ప్రతినెల 25 కిలోల బియ్యం ఉచితంగా సరఫరా చేయాలి
13. చెంచు గ్రామాలలో పెంటలలో యున్న, మంచినీటి ఎద్దడిని తొలగించాలి.
14. గతంలో చెంచులకు ఇచ్చిన అప్పులలో భాగమైన మార్జిన్‌మని వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలి,
15. చెంచు తమ పాఠశాలలో విద్యార్థులకు సరిపడ భోజనం, గుడ్డలు, పుస్తకాలు ఇవ్వాలి గిరిజన విద్యార్థుల నోరుకొడుతున్న వార్డెన్లపై చర్యలు తీసుకోవాలి

ఇట్లు

జిల్లా చెంచు సేవా సంఘం, మహబూబ్‌నగర్ జిల్లా